రేపు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను

# జయప్రదం చేయండి



3

keratam.in

# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

గురువారం, 13 జులై 2023





- విస్తరణ వల్ల లాభమా..? నష్టమా..?
- విస్తరణ వద్దని ఆందోళన చేస్తున్న స్థానికులను ముందస్తు అరెస్టు చేయడం ఎందుకో?
- నూతనంగా మరో యూనిట్ ఏర్పాటుకు రేపు ప్రజాభిప్రాయ సేకరణ

## ఐటీసీ కర్మాగారం విస్తరణపై

# గందరగోళం

## ఐటీసీ ప్రజాభిప్రాయ సేకరణపై స్థానికులు భిన్నభిప్రాయాలు...

**బూర్గంపాడు, జూలై12(కెరటం ప్రతినిధి)**

ఆసియాలోనే అతి పెద్ద పేపరు ఉత్పత్తి కర్మాగారంగా పేరుగాంచిన ఐటీసీ కర్మాగారంలో నూతన ప్లాంట్ విస్తరణ పై స్థానికులతో భిన్నభిప్రాయాలు చోటు చేసుకుంటున్నాయి. బూర్గంపాడు మండలం సారపాకలో 1979 నిర్మించిన భద్రాచలం పేపర్ బోర్డు (బీపీఎల్) కర్మాగారం దినదిన అభివృద్ధి చెందుతూ 2022 నుంచి ఇండియన్ టొబాకో కంపెనీ (ఐటీసీ)తో విలీనమై ఆ కంపెనీ ద్వారా ప్రస్తుతం ఏడు యూనిట్ల ద్వారా ఆసియా ఖండంలోని అతిపెద్ద అతిపెద్ద కర్మాగారాన్ని ఏర్పాటు చేసి సంవత్సరానికి సుమారు ఎనిమిది లక్షల టన్నుల పేపర్ ఉత్పత్తిని చేస్తుంది. ఈ క్రమంలోనే కర్మాగారం ఒక అడుగు ముందుకు వేస్తూ ప్లాంట్ విస్తరణలో భాగంగా నూతనంగా మరొక యూనిట్ ఏర్పాటు చేస్తుంది. దీనికి సంబంధించి ఈనెల 14న పర్యావరణ ప్రజాభిప్రాయ




సేకరణ చేపట్టనున్నారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కొనసాగనున్న ఈ ప్రక్రియకు ఐటీసీ పాఠశాలలో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో ప్లాంట్ నిర్మాణం పై స్థానికులలో గందరగోళ వాతావరణం నెలకొన్నది. కర్మాగారం విస్తరణను కొందరు స్వాగతిస్తుండగా మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో తమ అభిప్రాయాలు చెప్పేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే కార్మాగారం చుట్టుపక్కల గ్రామాలు గాలి, నీటి కాలుష్యంతో కొట్టుమిట్టాడుతున్నారని చాలా మంది ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. అదే విధంగా కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులలో చాలామంది ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని, కంపెనీ యాజమాన్యం స్థానికులను పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో పాటు మండలంలోని గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి ప్రశ్నించడానికి సిద్ధమవుతున్నారు.



# ఆగ్రహజ్వాల..

- రేవంత్ రెడ్డి ప్రకటనపై భగ్గుమన్న కొత్తగూడెం
- విద్యుత్ ఇవ్వకుండా రైతులను కష్టపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- బిఆర్ఎస్ కొత్తగూడెం టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి
- కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నిరసన

2



## ఉచిత విద్యుత్ పథకం

# కాంగ్రెస్ తెచ్చిందే..

- రేవంత్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ వక్రీకరిస్తుంది
- టీపిసిసి సభ్యులు నాగా సీతారాములు
- అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం

2

# ఆగ్రహజ్వాల..

## రేవంత్ రెడ్డి ప్రకటనపై భగ్గుమన్న కొత్తగూడెం

- విద్యుత్ ఇవ్వకుండా రైతులను కష్టపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది
- బిఆర్ఎస్ కొత్తగూడెం టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి
- కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద నిరసన



**శామ్, జూలై12(కెరటం ప్రతినిధి)**

ఉచిత కరెంట్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కొత్తగూడెం బీఆర్ఎస్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ పోతురాజు రవి తప్పుబట్టారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పోతురాజు రవి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే ఆలోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు అనిపిస్తుందని ఆయన ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయనీ, విద్యుత్ మూడు గంటలు చాలన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ రేపు తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనలకు పిలుపు నిచ్చిందనీ ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని దింతో రైతులపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ లేనట్టు స్పష్టం అయిందని విమర్శించారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మల దహనానికి తమ అధినేత కేటీఆర్ పిలుపునిచ్చారనీ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలనే దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీద న్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతుల ను ఇబ్బంది పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమ ర్శించారు. మరోసారి రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుందన్నారు. దీన్ని తెలంగాణ రైతాంగం తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో జక్కం సందీప్, సునీల్, షారు ఖ్, మధు, అశోక్, సుమంత్, రవి, అఖిల్, శివ, పవన్, సాయి, హరీష్, కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## జిఎం షాలెం రాజుకు ఘన సత్కారం

**శామ్, జూలై12(కెరటం ప్రతినిధి)**

నూతనంగా కొత్తగూడెం ఏరియా జిఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎం.షాలెం రాజుకి బుధవారం ఆర్ సి హెచ్ పి కొత్తగూడెం నందు ఘనంగా పుష్ప గుచ్చం, శాలువాతో సన్మానించారు. ఈ నెల 31న పదవి విరమణ పొందుతున్న జిఎం (ఈ అండ్ ఎం) సి.స్వామి నాయుడుకి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. జనవరి నెలలో సింగరేణి వ్యాప్తంగా అత్యధికంగా బొగ్గు డిస్పాచ్ చేసినందుకు గాను లక్ష రూపాయల బహుమతిని ఆర్ సి హెచ్ పి ఇవ్వడం జరిగింది. ఈ లక్ష రూపాయల అమౌంట్‌తో ఆర్‌సి హెచ్‌పిలో పనిచేయుచున్న అందరూ ఉద్యోగులకు ప్రోత్సాహ బహుమతులు కొని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు, జిఎం (ఈ అండ్ ఎం) సిహెచ్‌పిఎస్ సి.స్వామి నాయుడు, ఆర్‌సి హెచ్‌పిడి జిఎం (ఈ అండ్ ఎం) వి.వెంకటేశ్వర్లు, ఏజీఎం (ఈ అండ్ ఎం) వై.రఘురామిరెడ్డి, ఏజీఎం (పర్సనల్) పి. సామ్యూల్ సుధాకర్, కొత్తగూడెం ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆర్‌సిహెచ్‌పి డివైస్ ఎస్ఈ (ఈ అండ్ ఎం)లు అజ్మీర శ్రీనివాస్, జె.లింగ, ఆఫీస్ సిబ్బంది జి. రాజేశ్వరరావు, ఫిట్ సెక్రటరీ గౌస్, ఆర్‌సి హెచ్‌పిలోని ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



### పనిభద్రత, కనీస వేతనాలు

## కార్మికుల హక్కు

- ప్రభుత్వం మెడలు వంచి హక్కులను కాపాడుకుంటాం
- జేఏసి నాయకులు వాసిరెడ్డి మురళి
- కొత్తగూడెంలో పంచాయతీ కార్మికుల అర్ధనగ్న నిరసన

**శామ్, జూలై12(కెరటం ప్రతినిధి)**

పనిభద్రత, కనీస వేతనాలు కార్మికుల హక్కని, ఈ హక్కును అమలు చేయలేని పాలకులు ఉన్నా లేనట్లేనని జేఏసి నాయకులు, ఏఐటియుసి అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వాసిరెడ్డి మురళి అన్నారు. డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నిరసన శిభిరం నుంచి కార్మికులు అర్ధనగ్నంగా ప్రదర్శన నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద మోకాళ్ళపై నిల్చొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సహనాన్ని పరీక్షిస్తుందని, గ్రామాలు మురికిమయంగా మారుతున్నప్పటికి స్పందించడం లేదన్నారు. పనిభద్రతకోసం, చట్టమద్ద హక్కులు, సమాన పనికి సమానవేతనం కోసం కార్మికులు ముందస్తుగా సమ్మెనోటీసు జారీ చేసి సమ్మెకు పూనుకున్నారని, వారం రోజులు గడుస్తున్నప్పటికీ ప్రతినిధులను చర్చలకు ఆహ్వానించి డిమాండ్లు పరిశీలించే పరిస్థితి లేదన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదన్నారు. ప్రభుత్వం తన తీరు మార్చుకోని పక్షంలో పాలనను స్థంభింపచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు దుంపల అమర్నాథ్, కిషోర్ కుమార్, సురేష్ కుమార్, కనక లక్ష్మి, మంజుల, వెంకన్న, వీరవెంకటి, అనీల్, సలీమ్, దుర్గా, గౌస్, పూర్ణ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత విద్యుత్ పథకం

# కాంగ్రెస్ తెచ్చిందే..

- రేవంత్ రెడ్డి మాటలను బీఆర్ఎస్ వక్రీకరిస్తుంది
- టీపిసిసి సభ్యులు నాగా సీతారాములు
- అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం



**శామ్, జూలై12(కెరటం ప్రతినిధి)**

అమెరికాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చే క్రమంలో ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించారని టీపిసిసి సభ్యులు అధికార పార్టీ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత విద్యుత్ పేటెంట్ హక్కు కాంగ్రెస్ కే ఉందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై మాట్లాడారనీ, కాంగ్రెస్ ప్రభుత్వమే ఉచిత విద్యుత్ ప్రారంభించిన విషయం బీఆర్ఎస్ నాయకులకు గుర్తు లేకపోవడం హాస్యాస్పదమన్నారు. వైస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్ చంద్రబాబు ఇద్దరు వ్యతిరేకించారని గుర్తు చేసిన ఆయన కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ కు కట్టుబడి ఉందన్నారు. రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు పని చేస్తామన్నారు. రైతులను తప్పు దోవ పట్టించడానికే కేసీఆర్, కేటీఆర్ ఇలాంటి తప్పుడు ఆరోపణలతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు బుద్ధి తెచ్చుకొని చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపూడి రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చి రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి శ్రీనివాసులు, ఓబీసీ జిల్లా సెక్రటరీ బాలు.భద్రరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి. రాంచందర్, ఉడుముల. శ్రీనివాసరెడ్డి, చిమట.నాగేశ్వరావు, తిరుపతిరావు, నరసింహారావు, శ్రీనివాసరావు, రమేష్,మాన్ సింగ్,యువజనకాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ బానోత్ కోటేష్, తేజావత్. శ్రీనివాస్, సాయి, ఉపేందర్, పెరుగు.వీరబాబు శ్రీకాంత్, సంతోష్,మహేష్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రేపు కలక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను

# జయప్రదం చేయండి

## సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్

**బూర్గంపాడు, జూలై12(కెరటం ప్రతినిధి)**

ఐటీసీ కర్మాగారంలోలో కాంట్రాక్ట్ కార్మికుల వేతన జీఓ 11ని సవరించాలని, గెజిట్ చేసిన జీఓ 22 ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జరిగే కలెక్టర్ కార్యాలయం ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం ఐటీసీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీసీ కర్మాగారం ఎదుట జనరల్ షిఫ్ట్ లో కార్మికులకు కరపత్రాలు పంచి, గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు కందాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడుతూ... ప్రతి ఐదు సంవత్సరాల కు ఒకసారి కనీస వేతనాలు జీఓ లను సవరించాలని, కానీ గత 11 సంవత్సరాలుగా జీఓ లను సవరించడం లేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2012 లో కనీస వేతనాలు సవ్రరించబడిన జీఓలే అమలు జరుగుతున్నాయని, ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు, ఇతర వస్తువుల ధరలు 300% పైగ్గా పెరిగాయని, ఆ మేరకు కార్మికుల వేతనాలు కూడా పెరగాలని, కానీ కార్మికుల వేతనాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉన్నదన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రోజుకు రూ 175 ఉంటే సరిపోతుందని చెబుతున్నారని, ఎట్లా సరిపోతాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో టీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతనాలను సవరించకుండా కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 74 షెడ్యూల్ పరిశ్రమలలో కోటి మంది కార్మికులు వేతనాలు జీఓ లు సవరణ కాకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కార్మికుల కనీస వేతనాలు జీఓలు సవరణ చేసి, కొత్త జీఓల అమలు కోసం ఈ నెల 14న కలక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గేట్ మీటింగ్ అనంతరం హెచ్ఆర్ మేనేజర్ చాంద్ బాషాకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల గోపాల రావు, ఉపాధ్యక్షులు జి. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.








## ఐటీసీ కర్మాగారం విస్తరణపై గందరగోళం

(మొదటి పేజీ తరువాయి)

**విస్తరణ వల్ల లాభమా...నష్టమా?**

ఐటీసీ సంస్థ విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న ఎనిమిదో ప్లాంట్ వల్ల చుట్టుపక్కల గ్రామాలకి కంపెనీ వారు చెబుతున్న లెక్కల ప్రకారం చాలావరకు లాభాలే కనిపిస్తున్నప్పటికీ...బహిరంగంగా స్థానికులు చాలా మంది తాము కాలుష్యం వల్ల అనారోగ్యాలతో ఇబ్బంది పాలవుతున్నామని, కర్మాగారం విస్తరణ వల్ల తమకు చాలా నష్టం జరుగుతుందని వాపోతున్నారు. అదేవిధంగా ఈ కాలుష్య కోరల్లో అనేక సంవత్సరాల నుంచి జీవనం సాగిస్తున్న స్థానికులను పక్కన పెట్టి, ఇతర ప్రాంతాల వారికి అవకాశం ఇస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ముందస్తు అరెస్టు చేయడం ఎందుకో?**

ఐటీసీ కర్మాగారం విస్తరణలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి ఎనిమిదో ప్లాంట్ వల్ల కాలుష్య ఇబ్బందులు కలుగుతాయని, ఆ యూనిట్ నిర్వహించవద్దని ముందస్తుగా ఎన్నో రోజుల నుంచి ఆందోళన చేస్తున్న స్థానికులు కర్మాగారం ఎదుట ధర్నాకు పిలుపు ఇచ్చిన క్రమంలో వారిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం ఎందుకో ఎవరికి అర్థం కాని పరిస్థితి... స్థానికులు ఎటువంటి కాలుష్యం లేకపోతే, స్థానికంగా కర్మాగారం విస్తీర్ణం జరిగితే వారికి కూడా మంచిదే కదా అనే వాదనలు చుట్టుపక్కల గ్రామాల నుంచి వినపడుతున్నాయి. అంటే ఆ కర్మాగారం వల్ల వారు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో రాష్ట్ర ప్రభుత్వాల సైతం అర్థం చేసుకోవాలని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు.



## అంగన్‌వాడి భవన నిర్మాణానికి భూమిపూజ

**శామ్, జూలై12(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం బాదావత్ తండా, ఏన్ కెనగర్ గ్రామపంచాయతీలో ఎంపీపీ నిధుల నుండి 13.00లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగన్వాడి బిల్డింగ్ కట్టుటకు ఎంపీపీ బాదావత్ శాంతి, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదావత్ సుగుణ, సిడిపిఓ లేనిన, వార్డ్ మెంబర్ పోతోజు శారదా, బాబు ప్రసాద్, రాజేశ్వరరావు, రెడ్డి, వెంకట్రావు, బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ అనుదిప్, రాంజీ, తోగురు రాజశేఖర్, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మక డోయిన్ స్మారకోపన్యాసం చేసిన డాక్టర్ గుళ్లపల్లి ఎన్.రావు

**హైదరాబాద్, జూలై12(కెరటం ప్రతినిధి)**



ఆక్స్‌ఫర్డ్ అప్తల్మాలజీ కాంగ్రెస్‌లో ఎల్వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ) వ్యవస్థాపకుడు - ఛైర్మన్, డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు ప్రతిష్టాత్మకమైన డోయిన్ లెక్చర్‌ను ఇచ్చారు. నేత్ర వైద్యంలో అతి పురాతనమైన ఉపన్యాసంగా ప్రసిద్ధిచెందిన ఈ డోయన్ లెక్చర్‌కు 1917లో ప్రొఫెసర్ రాబర్ట్ డోయిన్ యొక్క జ్ఞాపకార్థం దానికి ఆయన పేరు పెట్టబడిరది. ఆక్స్‌ఫర్డ్ ఐ హాస్పిటల్‌లో మొట్టమొదటి అకడమిక్ కంటి విభాగం, వ్యవస్థాపకుడు ప్రొఫెసర్.రాబర్ట్ డోయిన్ మరియు ఆక్స్‌ఫర్డ్‌లో ఆయన నేత్ర వైద్యశాస్త్రానికి మొదటి బోధకుడు కూడా. 106 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ ఉపన్యాసం మొట్టమొదటి సారిగా ఒక భారతీయ నేత్ర వైద్యుడు డాక్టర్ గుళ్లపల్లి ఎన్ రావు అందించడం విశేషం. 106వ ఆక్స్‌ఫర్డ్ ఆప్తాల్మోలాజికల్ కాంగ్రెస్‌లో భాగంగా డాక్టర్ రావు డోయిన్ లెక్చర్ ఇచ్చారు. ఆక్స్‌ఫర్డ్ ఆప్తాల్మోలాజికల్ కాంగ్రెస్ అనేది ఆక్స్‌ఫర్డ్‌లో జరిగే యూకె, అంతర్జాతీయ నేత్ర వైద్య నిపుణుల సమ్మేళనంతో జరిగే ఒక వార్షిక సదస్సు. 1909లో రాబర్ట్ డోయిన్ చేత స్థాపించబడి యున్కెటెడ్ కింగ్‌డమ్‌లోని నేత్ర వైద్యుల కోసం ఎంతో కాలం నుండి నిర్వహిస్తున్న సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కాంగ్రెస్ (సదస్సు) ఈ సంవత్సరం, యూకె లోని ఆక్స్‌ఫర్డ్‌లో జరిగింది.